క్లుప్తంగా

ఎగరని జాతీయ జెండా



అండేపల్లి సచివాలయం-3 వద్ద జెండా లేని కర్ర

కంబదూరు: స్వాతంత్య్ర దినోత్సవంలో భాగంగా అండేపల్లి సచివాలయం-3లో జాతీయ జెండా ఆవిష్కరణ జరగలేదు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగురవేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ భేఖాతర్ చేశారు. కనీసం సచివాలయాన్ని కూడా తెరవలేదు. అధికారుల తీరుపై స్థానికులు విమర్శలు గుప్పించారు.

నేడు మాజీ ఎంపీ తలారి రంగయ్య పర్యటన

శెట్టూరు: మండలంలో శుక్రవారం మాజీ ఎంపీ తలారి రంగయ్య పర్యటించనున్నట్లు ఎంపీపీ లక్ష్మీదేవి తెలిపారు. మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ బొమ్మజ్జి రమేష్ నూతన గృహ ప్రవేశం, ముచ్చర్లపల్లిలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నేత నవీన్ వివాహ రిసెప్షన్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ



విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందిస్తున్న కెనరా బ్యాంకు మేనేజర్

ఉరవకొండ: స్థానిక ఎస్‌కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉరవకొండ కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేశారు. కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ వీరకిశోర్ మాట్లాడుతూ విద్యాజ్యోతి పథకం కింద 5, 6, 7వ తరగతి విద్యార్థులకు రూ.3 వేలు, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున స్కాలర్‌షిప్ అందజేశామన్నారు. పాఠశాల హెచ్‌ఎం వీరన్న, ఉపాధ్యాయులు, కెనరా బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రతిభా పురస్కారం



ఉత్తమ విద్యార్థికి ప్రతిభా పురస్కారం అందజేస్తున్న నాగరాజు

కంబదూరు: నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతేడాది టెన్త్‌లో 565 మార్కులు సాధించిన వరుణ్‌తేజ్‌కు గురువారం ప్రతిభా పురస్కారం అందజేశారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మంగలకుంట నాగరాజు విద్యార్థికి రూ.5 వేలు నగదు అందజేశారు. ఏటా స్కూల్‌లో ప్రతిభ చాటిన విద్యార్థికి ప్రతిభా పురస్కారం అందిస్తున్నట్లు ఉపాధ్యాయుడు తెలిపారు.

ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

కళ్యాణదుర్గం: ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వైద్యులకు సూచించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గురువారం గుండెపోటు వచ్చిన వారికి అందించే ప్రథమ చికిత్స స్టెమి ఇంజెక్షన్(టీఎన్‌కే-టీపీఏ) గదిని ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో వసతులు, రోగులకు అందుతున్న సేవలపై వైద్యులతో ఆరా తీశారు. ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉద్యోగులు, సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని చెప్పారు. డాక్టర్లు ప్రసన్న భారతి, జమీలా, దామోదర్, శివ, శ్వేత, చరణ్ పాల్గొన్నారు.

రుక్మిణీ పాండురంగస్వామికి ఏకాదశి పూజలు



అలంకరణలో రుక్మిణీ పాండురంగస్వామి

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన ఉంతకల్లు రుక్మిణీ పాండురంగస్వామికి గురువారం ఏకాదశి పూజలు వైభవంగా జరిగాయి. ఉదయం 6 గంటలకు ప్రత్యేక జలంతో స్వామికి అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి ఆకుపూజ చేపట్టారు. ఈ సందర్భంగా విఠల..విఠల రుక్మిణి పాండురంగ విఠల నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి తులసి మాలధారణకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాత్రి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రాయదుర్గం కోర్టులో జెండాను ఎగురవేస్తున్న జడ్జీ రమ్య



ఉరవకొండ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎంపీపీ, పవిత్ర, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వన్నూర్‌స్వామి



రాయదుర్గం అన్వారుల్ ఉలూమ్ మదరసాలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మువ్వన్నెల జెండా రెపరెపలు



రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. వాడవాడలా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయా కార్యాలయాల వద్ద జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సాక్షి బృందం



కంబదూరు ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ తిమ్మరాజమ్మ



మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప



జెండాకు వందనం చేసి మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి



గుమ్మఘట్ట రెవెన్యూ కార్యాలయ ఆవరణలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు



కళ్యాణదుర్గం గాంధీ చౌక్‌లో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



కళ్యాణదుర్గంలో జెండా వందనం చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి రమ్య



కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ముద్దినాయనపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న జెడ్పీటీసీ బొమ్మన్న, ఎంపీపీ మారుతమ్మ



కళ్యాణదుర్గంలో జెండా ఎగుర వేస్తున్న ఆర్డీఓ డాక్టర్ రాణి సుస్మిత



ఉరవకొండ కోర్టు ప్రాంగణంలో జెండాను ఆవిష్కరిస్తున్న మేజిస్ట్రేట్ దుర్గాకళ్యాణి



బొమ్మనహాళ్‌లో పతాకావిష్కరణ గావిస్తున్న తహసీల్దార్ మునివేలు



కణేకల్లులో జెండాకు గౌరవ వందనం సమర్పిస్తున్న తహసీల్దార్ ఫణికుమార్



విడపనకల్లు మండలం పాల్తూరులో వేడుకల్లో పాల్గొన్న సర్పంచు జీవ్లారాణి



శెట్టూరులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ లక్ష్మీదేవి



బెళుగుప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



బ్రహ్మసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సుమతి

మొదలైన 'వినాయక' సందడి



మొలకాల్మూరు రోడ్డులో వెలసిన వినాయక విగ్రహాల విక్రయ కేంద్రం



కోల్‌కతాకు చెందిన కళాకారులు తయారు చేసిన మట్టి గణనాథులు

రాయదుర్గంటౌన్: పట్టణంలో వినాయక చవితి ఉత్సవ సందడి మొదలైంది. సెప్టెంబర్ 7 నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి నుంచే పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వినాయక విగ్రహ విక్రయ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. స్థానికంగా బళ్లారి రోడ్డు మిట్ట వద్ద కొల్‌కత్తాకు చెందిన కళాకారులు భారీ సైజు మట్టి గణపతుల ప్రతిమలను విక్రయానికి అత్యధిక సంఖ్యలో తయారు చేస్తున్నారు. అనంతపురం రోడ్డు రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద రాజస్థానీలు వినాయక విగ్రహాలను తయారు చేసి విక్రయానికి సిద్ధం చేశారు. అలాగే బళ్లారి జిల్లా రూపనగుడి ఇతర ప్రాంతాల నుంచి కళాకారులతోపాటు ఇతర తయారీదారులు తయారైన గణనాథుల విగ్రహాలు, ప్రతిమలు అమ్మకానికి ప్రదర్శనగా ఉంచారు. విగ్రహం సైజును బట్టి రూ.వంద నుంచి రూ.20 వేల దాకా ధరలు ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. విగ్రహాల కొనుగోలుకు ఉత్సవ నిర్వాహకులు పరిశీలిస్తూ అడ్వాన్సులు చెల్లించి వెళుతున్నారు.



స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా అనంతపురంలోని పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం మంత్రి పయ్యావుల కేశవ్ నుంచి ఉత్తమ అవార్డు అందుకుంటున్న కళ్యాణదుర్గం ఆర్డీఓ ఆఫీస్ ఈడీఎం కె.రాజ



ఎం. రాజు, జూనియర్ అసిస్టెంట్, రాయదుర్గం



వెంకటేశులు, సర్వేయర్



సుజాత, అకౌంటెంట్



సురేఖ, ఏపీఎం, బొమ్మనహాళ్



శశిరేఖ స్టాఫ్‌నర్స్



స్రవంతి, వీఏఓ



పాతలింగప్ప, రైతు, రుద్రంపల్లి,



ప్రవీణ్, రైతు, ఉరవకొండ



శ్రీధర్, లెక్చరర్, కళ్యాణదుర్గం



జయరాంనాయక్, రైతు



నగేష్, ఫైర్‌మెన్, ఉరవకొండ